August 2019

ఔషధ మొక్కలతో ఆరోగ్యం

యాజమాన్య పద్ధతులతో అధిక దిగుబడి

వ్యవసాయ విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్త సుధాకర్

బాకరాపేట, ఆగస్టు 2: సమగ్ర యాజమాన్య పద్ధతులలో మామిడిలో అధిక దిగుబడి సాధించవచ్చని రాస్ కేవీకే ఉద్యాన శాస్త్రవేత్త సుధాకర్ సూచించారు. మామిడిలో కొమ్మల కత్తిరింపులపై అగ్రికల్చర్ విద్యార్థులకు చిన్నగొట్టిగల్లు మండలం బుడ్డారెడ్డిగారిపల్లెలో శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ మామిడి కోతల అనంతరం కొమ్మల కత్తిరింపు చేయడం వల్ల గాలి, వెలుతురు చెట్టు మధ్య ప్రసరించి తెగుళ్లు నివారణ సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో నిక్రా శాస్త్రవేత్త ఆనందరాజ్ పాల్గొన్నారు.

నూతన వంగడాలతో తెగుళ్ల నివారణ

టమోటా నారును పంపిణీ చేస్తున్న శాస్త్రవేత్త శ్రీనివాసులు

బాకరాపేట, ఆగస్టు 2: నూతన వంగడాలతో టమోటాలో తెగుళ్లు నివారించవచ్చని కేవీకే శాస్త్రవేత్త శ్రీనివాసులు అన్నారు. చిన్నగొట్టిగల్లు మండలం చిట్టేచెర్లలో రైతులకు నూతన వంగడాలపై శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెగుళ్లను తట్టుకోవడానికి భారతీయ ఉద్యాన పరిశోధన సంస్థ (బెంగళూరు) విడుదల చేసిన అర్కాసమ్రాట్, అర్కా ఆషేద్ వంటి టమోటా వంగడాలను వాడాలని రైతులకు సూచించారు. అనంతరం రైతులకు నూతన వంగడాల టమోటా నారు పంపిణీ చేశారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు

లాభాల చామంతి

'భూగర్భ జలసంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

andhrabhoomi

జలసంరక్షణ పద్ధతులపై రైతులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

పొద్దు తిరుగుడు సాగు..లాభాలు బాగు

పొద్దు తిరుగుడు సాగు

అంతరపంటలతో అధిక దిగుబడి

అనుములు పంపిణీ చేస్తున్న శాస్త్రవేత్త

బాకరాపేట, ఆగస్టు 26: మామిడిలో అంతర్ పంటల సాగు అధిక దిగుబడులు వస్తాయని రాస్ కేవీకే శాస్త్రవేత్త సుధాకర్ తెలిపారు. చిన్నగొట్టిగల్లు మండలం చిట్టేచెర్ల రాస్ కేవీకే కార్యాలయంలో నిక్రా ఆధ్వర్యంలో అంతర్‌పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మామిడిలో అంతరపంటల సాగు వలన ప్రధాన పంటల దిగుబడులు తగ్గినా అంతర్‌పంటల వలన అదనపు ఆదాయం పొందవచ్చునన్నారు. అనంతరం రైతులకు టీఎస్‌టీవన్ రకం అనుములు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో నిక్రా శాస్త్రవేత్త ఆనందరాజ్, రైతులు పాల్గొన్నారు.

గోరుచిక్కుడు సాగులో మెలకువలు పాటించాలి

అగరంపేట(నింద్ర), న్యూస్‌టుడే: గోరు చిక్కుడు సాగులో రైతులు మెలకువలు పాటించాలని మండల వ్యవసాయాధికారి మురళీకృష్ణ అన్నారు. మండల పరిధిలోని అగరంపేటలో గోరు చిక్కుడు పంట సాగు చేస్తున్న రైతులకు గురువారం శిక్షణనిచ్చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం రసం పీల్చు పురుగుల ఉధృతి అధికంగా ఉందని గమనించినట్లు తెలిపారు. వీటి ద్వారా, వైరస్, ఆకుముడత తెగుళ్లు వ్యాప్తి అధికంగా ఉంటుందన్నారు. పలితంగా కాయ నాణ్యత, దిగుబడి క్షీణిస్తున్నట్లు రైతులకు వివరించారు. ఈ తెగుళ్ల నివారణకు లీటరు నీటిలో ఇమిడోక్లోరిప్రైడ్ 0.3 మి.లీ, వేపనూనె 5మి.లీ చొప్పున కలిపి పిచికారీ చేయాలన్నారు. కార్యక్రమంలో కృషివిజ్ఞాన కేంద్రం కార్యాలయ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

మన చంద్రగిరి

సాక్షి

అతి రసాయనం...

అనర్థదాయకం